తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

## నిరుపేదల ఆపద్భాందువుడిగా పగడాల ముత్తు



**చింతపల్లి అక్టోబర్ 17 ప్రభాతవార్త**
ఆపద వచ్చిందే తడవుగా విషయం తెలుసుకొని, మంచి మనసున్న వ్యక్తిగా, సేవా ధృక్పధంతో మాధవ సేవ కంటేమానవ సేవే అని నమ్మిన సిద్ధాంతం మేరకు నిరుపేద కుటుంబాలకు ఆపద్భాందువుడిగా అండగా నిలుస్తున్నారు శ్రీ పగడాల కనకయ్య ట్రస్ట్ చైర్మన్ పగడాల ముత్తు. యాచారం మండలం గడ్డమల్లయ్యగూడెం గ్రామంలో రావుల ఎల్లమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో తీవ్ర ఇబ్బంది గురై సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న శ్రీ కనకయ్య ట్రస్ట్ చైర్మన్ శ్రీపడగాల ముత్తు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10 వేలు ఆర్థిక సహా యాన్ని అందజేశారు. వీరి వెంట పాపయ్య, రాజు, కిషన్, లక్ష్మణ్, నరేష్, యాదగిరి, మల్లేష్ తదితరులు పా ల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**మునుగోడు రూరల్, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
టీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార ్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్సు నరసింహారావు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న సుడా చైర్మన్ మృతదేహానికి పూలు వేసి నివాళులర్పించి అనంతరం టీఆర్ఎస్ పార్టీ తరపున ఓర్సు నరసింహారావు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార ్యక్రమంలో ఉప ఎన్నికల ఇన్‌చార్జీలు నాగండ్ల కోటేశ్వర్‌రావు, హరిప్రసాద్, నున్న శ్రీనివాసరావు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పైలేరియా నిర్మూలణ కార్యక్రమం

**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
జాతీయ పైలేరియా మరియు నులి పురుగుల నిర్మూలణ కార ్యక్రమం సోమవారం కలెక్టర్ పమేల సత్పతి అధ్యక్షతన జిల్లా టాక్స్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 నుండి 22 తేదిల్లో జరిగే డిఈసి మరియు ఆల్బెండజోల్ మాత్రల పంపిణికి, పైలేరియా నిర్మూలణకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మాత్రల పంపిణి అర్హత రెండు సంవత్సరాల పైబడిన వయస్సు వారిని గుర్తించి వారికి అనుగుణంగా మాత్రలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మాత్రం పంపిణి సమయంలో ఏవైనా ప్రతికూల సంఘటనలు జరిగితే వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రతీ పాఠశాలలో, హాస్టల్‌లో, కళాశాలల్లో విద్యార్థులందరికీ ఈ మాత్రలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ వినోద్ మాట్లాడుతూ జిల్లాలో మాత్రల పంపిణికి 7 లక్షల 60 వేల మంది లబ్దిదారులను గుర్తించామని ఇంటింటికి తిరిగి పంపిణి చేస్తామన్నారు. గర్భిణీలు, దీర్ఘకాళిక జబ్బులు ఉన్నవారికి మాత్రలు ఇవ్వొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిలా అధికారులు పాల్గొ న్నారు.




## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి వినతి



**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
తుక్కపురం గ్రామ శివారులో నూతనంగా అక్రమంగా నిర్మిస్తున్న సిద్ధం రిసోర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ యొక్క అనుమతులు రద్దు చేయాలని తుక్కాపురం జేఏసి ఆద్వర్యంలో భువనగిరి బైపాస్ వద్ద ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు నల్లమాల సత్యనారాయణ, జక్కుల ఉప్పలయ్య, రత్నపురం శ్రీనివాస్, రాసాల వెంకటేశ్, కంఠం యాదేష్, రత్నపురం శ్రీకాంత్, ఏదుమేకల మహేష్, కొసన వినయ్, రాసాల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాయ ధశరథ జన్మదిన వేడుకలు



**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
భువనగిరి బిజెపి నాయకులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ జన్మదినం వేడుకల సంధర్భంగా పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చందా మహేందర్ గుప్త, జిల్లా కార్యదర్శి జనగాం కవిత నర్సింహచారి, రత్నపురం బల్‌రాం, కొండా ఉపేందర్ గౌడ్, బొర్ర రాఖేష్, గౌలికర్ కిషన్‌జి, బాలు, ఎదుగని సంతోష్, పచ్చలకట్ట సోమేశ్వరాలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్, హిరేక్కార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకుకు అవార్డులు



**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకుకు 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను రెండు అవార్డులను కైవసం చేసుకుంది. ప్రతీ సంవత్సరం మాదిరిగా జాతీయ స్థాయిలో ఉత్తమ కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకులకు అవార్డుల ప్రధానం బ్యాంకింగ్ ప్రాంటీయర్స్ ముంబై, జాతీయ అర్బన్ బ్యాంకుల ఫేడరేష్ న్యూడిల్లీ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన అవార్డుల్లో బ్యాంకు కౌవసం చేసుకున్నట్లు బ్యాంకు చైర్మన్ కర్ణాటి బాలసుబ్రమణ్యం, సీఈఓ సీత శ్రీనివాస్ తెలిపారు. ఇండోర్‌లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో అవార్డులను మాజి రైల్వే శాఖ మంత్రి కె.సురేష్ ప్రభు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక వైస్ చైర్మన్ సూరెపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, బోగ విజయ్‌కుమార్, చిక్క కృష్ణ, పొన్న లక్ష్మినారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బెట్టు బాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**భువనగిరి టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
భువనగిరి పట్టణంలో అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఒక వ్యాపార సముదాయాన్ని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని కస్తూరి పాండు, శివలు ఎమ్మెల్యేను శాలువాతో సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, నార్మక్స్ మధర్‌డైరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, ఎంపిపి నరాల నిర్మల వెంకస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పిటిసి బీరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కురుమ యువ చైతన్య సమితి జిల్లా కార్యదర్శిగా ర్యాకల



**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ యువజన సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ర్యాకల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ ఒకేషనల్ కాలేజి ప్రాంగణంలో కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో జిల్లా ఇంచార్జ్ గంగరి శ్రీనివాస్ కురుమ అధ్యక్షతన జిల్లా సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కమిటినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షులుగా మల్లెల శ్రీకాంత్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా ర్యాకల శ్రీనివాస్ కురుమ, ఉపాధ్యక్షులుగా కొడూరి కొమురయ్య కురుమ, నోముల వెంకటేశ్వర్లు కురుమ, గౌరవాధ్యక్షులుగా జూకంటి అంజయ్య కురుమ, సలహాదారులుగా ఒగ్గు శివ కుమార్ కురుమ, బర్ల బిక్షం కురుమ, ప్రచార కార్యదర్శిగా బీర్ల రాజశేఖర్ కురుమ, కడారు వియన్ కురుమ, దెందే యాదగిరి కురుమ, జమ్మి నరేష్ కురుమ, మోటె మహేష్ కురుమ, సహాయ కార్యదర్శులు దయ్యాల వెంకటేశ్ కురుమ, చిలుగురి శ్రీకాంత్ కురుమ, ఎక్కిరి సిద్దులు కురుమ, కార్యవర్గ సభ్యులుగా కడకంచి శివ శంకర్, చీర సరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ మిరియాల నవీన్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి కొల్లు రమేష్ కురుమ, మోటె శేఖర్ కురుమ, వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులందరికీ ధళితబంధు ఇవ్వాలి



**భువనగిరి టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
ప్రజా సంక్షేమ పథకంలో భాగంగా దళితులందరికీ దళితబంధు పథకం ఎమ్మెల్యే ప్రమేయం లేకుండా ఇప్పించాలని సోమవారం మాదిగ రిజర్వేషన్‌ల పోరాట సమితి రాష్ట్ర కోర్ కమిటి సభ్యులు చిలుకమారి గణేష్‌మాదిగ పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సంక్షేమ పథకాలు అభివృద్ధి చేయాలని, జిల్లాలో ఉన్న దళితులందరికీ దళితబంధు ఇవ్వాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతల శంకర్ మాదిగ, రంగాపురం స్వామి మాదిగ, కూరెళ్ల రమేష్ మాదిగ, ఉట్ల యాదగిరి, సురుపంగ సుగున, క్యాసగల్ల రమేష్, బైరపాక నాగరాజు, బుశి మహేష్, బొట్ల శ్రీనివాస్, మీసాల ఉప్పలయ ్య, సంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులకు సహకరిస్తున్న ఎస్సైపై చర్యలు తీసుకోవాలి




**భువనగిరి టౌన్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
తమ భూమిని కబ్జా చేస్తున్న కబ్జాదారులకు సహకరిస్తున్న తుర్కపల్లి ఎస్సైపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల దళిత ఐక్య వేదిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కబ్జాదారులు సహకరించడమే కాకుండా వారి నుండి తప్పుడు సమాచారం సేకరించి తమపై రాఘవేందర్‌గౌడ్ తప్పుడు కేసు నమోదు చేశారని ఆరోపించారు. గ్రామంలోని బుశి కిష్టమ్మ, పల్లెర్ల యాదమ్మలకు 119/1లో గల 7 గంటుల పట్టా వ్యవసాయ భూమి ఉందని అట్టి భూమిని కొందరూ అక్రమంగా ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారని తహశీల్దార్ కార్యాలయం సంప్రదించామని అన్నారు. ఈ భూమిని గత పట్టాదారుడు తౌఫిక్ మహ్మద్ వద్ద డిడిచే కొనుగోలు చేశామని అన్నారు. వెంటనే తమకు న్యాయం చేకూర్చాలని అన్నారు.

## హాకి సెలెక్షన్‌ను ప్రారంభించిన డిసిపి



**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 55వ సీనియర్ ఉమ్మడి నల్లగొండ మహిళ, పురుశుల ఖోఖో జట్ల సెలక్షన్‌ను సోమవారం డిసిపి కె.నారాయణరెడ్డి, ఏసిపి కె.వెంకట్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్‌లో స్పోర్ట్ ద్వారా అనేక ప్రోత్సాహకాలు ఉంటాయని మన జిల్లాకు కాకుండా రాష్ట్రానికి దేశానికి క్రీడాకారులు పేరు ప్రక్యాతులు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఖోఖో అసోసియేషన్ అద్యక్షులు కురిమిల్ల ఈశ్వర్‌గౌడ్, గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, పక్కీరు కొండల్‌రెడ్డి, జిల్లాల కొండల్‌రెడ్డి, పోలి శంకర్‌రెడ్డి, గూడూరు అశోక్‌రెడ్డి, నాతి కృష్ణమూర్తి, ధరిపల్లి ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, ఉపాద్యాయులకు, క్రీడా అభిమానులకు రొటరీ క్లబ్ మెంబర్షిప్ ఎక్స్‌టెన్షన్ తెలంగాణ రిజియన్ ఎంపాల బుచ్చిరెడ్డి రూ.10 వేలతో బోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

## పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య



**భువనగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన భువనగిరి పట్టణ శివారులోని రామకృష్ణాపురం ఎక్స్ రోడ్డు వద్ద చోటుచేసుకుంది. వివరాల ప్రకారం జనగామ జిల్లా రఘునాథ్‌పల్లి మండలం కాంచనపల్లి గ్రామానికి చెందిన మద్దూరి మహేష్(20) డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ విజయపురి కాలనీ ఉప్పల్‌లో ఉంటూ ఆర్థిక ఇబ్బందుల నేపధ్యంలో రామకృష్ణాపురం ఎక్స్ రోడ్డు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఫిర్యాదుదారుని తండ్రి మాదూరి కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## ఎమ్మెల్యే రాజినామ చేసి ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలి



**మోటకొండూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
ఆలేరు ఎమ్మెల్యే రాజినామ చేసి ఆలేరు అభివృద్ధికి కృషి చేయాలని బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జ్ రేగు చంద్రశేఖర్ అన్నారు. గత రెండు రోజులుగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్యపై చేస్తున్న నిరాదార ఆరోపణలు సరియైనవి కావని ఆలేరు నియోజకవర్గంలో ప్రజాధరణ పొందుతున్న బీర్ల అయిలయ్యను చూసి ఓర్వలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆలరోపణలు చేయడం బాధాకరం అని బీర్ల ఫౌండేషన్ మోటకొండూర్ మండల ఇంచార్జ్ రేగు చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాధరణ పొందున్న ఐలయ్యపై ప్రజల దృష్టి మల్లించడానికి టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు సరికాదన్నారు.

## ఘనంగా సామ రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**భూదాన్‌పోచంపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
మండల సర్పంచ్ ఫోరం అద్యక్షులు సామ రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పురపాలక కేంద్రంలో టిఆర్ఎస్ మండల యువజన విభాగం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి పాక వెంకటేశ్ యాదవ్, ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు బత్తుల మాధవి శ్రీశైలం శాలువాలు కప్పి ఘనంగా ఆయనను సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ కమిటి డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, టిఆర్ఎస్ యువజన విభాగం అద్యక్షులు కలుకూరి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కల్లెం కొండల్‌రెడ్డి, సుర్వి కాంటంరాజ్, శివకుమార్, పీసర్ల రవీందర్‌రెడ్డి, జంగారెడ్డి, బాలు, దుర్గాప్రసాద తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ వర్ధంతి



**తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త**
ఎంసిపిఐయు వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దికాయల ఓంకార్ 14వ వర్ధంతిని మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఓంకార్ చిత్రపటానికి పూలమాలలతో ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి నలుగూరి రమేష్, తెలంగాణ మహాసభ అధ్యక్షుడు కొత్తగట్టు మల్లయ్య, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు కందు కూరి సోమయ్య, జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య, జంబు ద్వీప జనసమితి అధ్యక్షులు పత్తేపురం యాదగిరి, బిసి ఉద్యోగ సంఘాల రా ష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, పెద్ద నర్సయ్య, కందుకూరి యాదగిరి, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడలు పంపిణీ



**తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలంలోని మొండిచింతతండా గ్రామపంచాయితీలో శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో సోమవారం లేగ దూడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ 10 మంది రైతులకు 20 లేగదూడలు పంపిణీ చేశామని చెప్పారు. రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలు పండించడం ద్వారా భూసారం పెరుగుతుందనా ్నరు. పెస్టిసైడ్స్ వాడటం వలన భూసారం దెబ్బతిని భవిష్యత్‌తరాలకు భూమి విషపూరితమై పండించిన పంటలో విష పదార్థాలు కలుస్తాయని చెప్పారు. రైతులు గోవులనుపెంచడం ద్వారా పేడ, గోమూత్రంతో పొలాల్లో ఎరువులకు బదులుగా వాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు, కోఆప్షన్ సభ్యులు వెంకన్న, లేబర్ యూనియన్ నాయకులు రంగారావు, గిరిజన ప్రజా సంఘం అధ్యక్షులు కిషన్ పవన్, గోశాల ప్రతినిధులు దేవేందర్, రైతులు, గిరిజన నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

## మాడ్గులపల్లి మండలంలో 350ఎకరాల్లో నీట మునిగిన పంటలు



**మాడ్గులపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని పలు ప్రాంతాల్లో వర్షాల కారణంగా నీట మునిగిన, నెలవాలిన పంటపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవాలిన వరి పంటల్లో ధాన్యం మొలకెత్తకుండా ఉండేందుకు గాను రైతులు అయిదు శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. మండల వ్యాప్తంగా 350ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు తెలిపారు.

## అంబేద్కర్ నూతన కమిటి ఎన్నిక



**అడ్డగూడూర్, అక్టోబర్ 17 ప్రభాతవార్త :**
మండలంలోని చిర్రగూడూర్ గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దర్శనాల సుదర్శన్, ఉపాధ్యక్షులు శ్రీరాముల అశోక్, శ్రీరాముల సంతోష్, ప్రధాన కార్యదర్శి దర్శనాల పరుశరాములు, కార్యదర్శి శ్రీరాములు ప్రశాంత్, కోశాధికారి శ్రీరాముల ప్రదీప్, కన్వీనర్ దర్శనాల సోమన్న, క్రీడా సంస్కృతిక కార్యదర్శి శ్రీరాముల శేఖర్‌ను ఎన్నుకున్నారు. అంబేద్కర్ అభ్యుదయ బోవాలను దళతబాడల్లో బోదించి చైతన్యం తీసుకురావడం ఆదర్శ గ్రామంగా ముందుకు తీసుకుపోతామని తెలిపారు.

## విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**తిరుమలగిరి అక్టోబర్ 17 ప్రభాతవార్త**
తిరుమలగిరి మండలంలోని పిఏసిఎస్ తొండ పాఠశాల, వెలిశాల ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం విదా ్యర్థులకు అందించే ఉచిత దుస్తులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సోమయ్య అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య దొరుకుతుందని, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల దుస్తులు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.ఎల్లమ్మ, అశోక్‌రెడ్డి, మురళి, మల్లికార్జున్, అనితకుమారి, జానీబేగం , విద్యార్థినీ, విదా ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులంతా పార్లమెంట్ ముట్టడిలో పాల్గొనాలి

**మేళ్ళచెరువు అక్టోబర్ 17 ప్రభాతవార్త**
మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన డివైఎఫ్ఐ మండలస్థాయి సమావేశంలో మండల కార్యదర్శి భావన ఆదినారాయణ మాట్లాడుతూ నిరుద్యోగులంతా నవంబర్ 3వ తేదీన ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దేశంలో అనేక ప్రభుత ్వరంగ సంస్థలను ప్రైవేట్ వారికి అమ్మేస్తునా ్నరని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ దేశంలోని నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక ్తం చేశారు. ఈ సమావేశంలో అన్ని గ్రామాల డివైఎఫ్ఐ నాయకులు, అధిక సంఖ ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

**మాడ్గులపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
పేదల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మత్స్యశాఖ సహకారంతో ఉచితంగా అందించిన 90వేల చేపపిల్లలను సోమవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీలోని చిన్నచెరువు, పెద్దచెరువులలో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేప పిల్లలు పెరిగి పెద్దవై మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు దక్కుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొప్పని జానయ్య, గుమిని నిరంజన్, షేక్ సర్దార్, బొప్పని లక్ష్మయ్య, రాచూరి యాదగిరి, మంగ నాగరాజు, బొప్పని హనుమయ్య, వల్లపుదాసు గురువయ్య, బొమ్మపాలెం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన

**వేములపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త:**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు దెబ్బతిని నీట మునిగిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండలంలో వర్షాల కారణంగా నెలవాలినా, నీట మునిగిన పంట పొలాలను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో అకాల వర్షం కారణంగా వరి ధాన్యం నేలరాలి రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి 14 సంవత్సరాలు గడిచిన ఇప్పటి వరకు ఒక రూపాయి నష్టపరిహారం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి, డిసిసి ఉపాధ్యాక్షుడు రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచి నాగవెల్లి మధు, నాయకులు తంగేళ్ల సత్తిరెడ్డి, బొంగర్ల వినోద్, షేక్ హాజీ, పుట్టల పెద్ద వెంకన్న, పుట్టల కొమ్ము వెంకన్న, పగడాల వెంకన్న, కోట సుందర్ తదితరులు పాల్గొన్నారు.

